పద్మశ్రీ నటరత్న

యన్.టి.రామారావు

సమర్పించు



శ్రీ విజయ వేంకటేశ్వర ఫిలింస్

పవిత్ర హృదయాలు

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: A.C.త్రిలోక్‌చందర్ M.A. నిర్మాత: C.S.రాజు

సంగీతం: T.చలపతిరావు

-: తా రా గ ణం :-

నటరత్న - పద్మశ్రీ యన్. టి. రామారావు

గుమ్మడి, నాగయ్య, సత్యనారాయణ, ధూళిపాళ

అల్లు రామలింగయ్య, రాజబాబు, పెరుమాళ్లు

మిక్కిలినేని, శీతారాం, బేబి బ్రహ్మాజీ

జయకృష్ణ, రమేష్

శ్రీమతి జమున, చంద్రకళ, సంధ్యారాణి

శాంతకుమారి, ఉదయలక్ష్మి మరియు

పద్మా ఖన్నా (జానీ మేరానాం ఫేం)

అతిధి నటులు : రాజనాల, త్యాగరాజు, కె. వి. చలం
నాగరాజు, టి. చలపతిరావు.

ప్లేబాక్ ఆర్టిస్టు : ఘంటసాల, జానకి, బాలమురళీకృష్ణ
నూకల చినసత్యనారాయణ, వినోద్‌కుమార్

(గ్రామఫోను రికార్డులు : "కొలంబియా"లో వినండి)

— డిస్ట్రిబ్యూటర్స్ —

ఆంధ్ర, సీడెడ్ : జ య ల క్ష్మి

నైజాం : వెం క టే శ్వ ర మూ వీ స్

మైసూర్ : స ము ద్రా మూ వీ స్

కథాసంగ్రహము :

నరేంద్రబాబు, రవీంద్రబాబు ఒక ఉన్నత జమిందారీ కుటుంబంలో జన్మించారు. చిన్ననాడే తల్లి దండ్రులు చనిపోగా తాతగారి ఆదరణలో పెరుగుతున్నారు. మేనమామ శేషగిరి స్వార్థబుద్ధితో నరేంద్రబాబుకు త్రాగుడు నేర్పుతాడు. ఒకనాడు అనుకోని పరిస్థితుల్లో నరేంద్రబాబు, పెంచిన తాతగారికి, ప్రాణసమానమైన తమ్ముడికీ దూరమౌతాడు. ఆస్థివుండి అనాథుడై బంధువులులేక మిత్రులూలేక మధువునే నేస్తము చేసుకొని భయంకరమైన ఒంటరి జీవితాన్ని ప్రారంభించాడు. రవీంద్రబాబు తాతగారి అడుగుజాడలలో పెరిగి పెద్దవాడై, చక్కని క్రమశిక్షణలో విద్యాబుద్ధులు నేర్చుకొని ఒక గొప్ప సంగీత గాయకుడుగా పేరుగాంచి విదేశములలో తన సంగీత విద్యా పాటవాన్ని ప్రదర్శించుటకు వెళుతాడు.

జమిందారీ దివాణంలో పనిచేస్తున్న శివయ్య తన పేదకుటుంబాన్ని గుర్తించక వచ్చే కొద్దిజీతంతో త్రాగి పేకాటలలో పాడుచేస్తూ వుంటాడు. అతనికి పెళ్లీడుకొచ్చిన ఇద్దరు కుమార్తెలున్నారు. పెద్దది సుశీల, చిన్నది విజయ. ఒక చంటిపిల్లవాడితో పాపం భార్య అన్నపూర్ణమ్మ లేదనకుండా ఆ సంసారాన్ని ఈదలేక అవస్థలుపడుతోంది. శివయ్య ఒకనాడు అర్థంలేని ఆవేశంలో నిజం తెలుసుకోలేక పానకాలునుకొట్టి జైలుకెళ్లాడు. నాటినుండి శివయ్య ఇంటిపై అప్పిచ్చిన పానకాలు ఆ కుటుంబానికి అనేక బాధలు కలిగిస్తూ వుంటాడు.

రవీంద్రబాబు విదేశాలనుండి స్వదేశానికి వస్తాడు. తాతగారికి పరమానందం కలుగుతుంది. పరదేశముల మెప్పుతో తృప్తిపడక రవీంద్రబాబు స్వదేశములో ముఖ్యముగా హైదరాబాదులో తన ప్రతిభను చూపటానికి బయలుదేరుతాడు. మార్గమధ్యంలో శివయ్య రెండవ కుమార్తె విజయతో పరిచయం ఏర్పడుతుంది.

ఒకనాడు జమిందారు భుజంగరావు, రవీంద్రబాబుని క్లబ్‌లో ఒక నర్తకితో అసభ్యతగా ఉండగా చూసి, అతని మేనమామకుమార్తె రాణీని పెళ్ళిచేసుకోమని బలవంతం చేస్తాడు. నిర్దోషి అయిన రవీంద్ర

బాబు ఎంతచెప్పినా తాతగారు వినడు. ఆవేశం ఒకరిది, ఆలోచన మరొకరిదీ అయింది. తాతగారిని ఒప్పించలేక రవీంద్రబాబు స్వశక్తిపై బ్రతకాలని ఇల్లువిడిచివెళతాడు. రవీంద్రబాబు అడ్డుతొలగిస్తే ఆస్తితో పాటు తరతరాలుగా వస్తున్న కోట్లవిలువచేసే నిధిని కాజేయాలని దురాశతో మేనమామ శేషగిరి, రౌడీలతో మంతనాలుచేస్తాడు.

జమిందారు, తనచేతులతో పెంచిన మనమలు ఒకడు త్రాగుబోతు, మరొకడు స్త్రీ లోలుడైనాడని మంచంపడతాడు. అదిగాక ప్రతి అర్ధరాత్రి ఆ నిధి రహస్యం చెప్పమని ఒక గుర్తుతెలియని నీడ వెంటాడుతుంది. శివయ్య కుమార్తె సుశీలకు పెళ్ళిచెయ్యాలని ఒక మంచి సంబంధం కుదురుస్తారు. విధి వక్రించి ఆ పెండ్లికొడుకు పెళ్ళి కాకుండానే మరణిస్తాడు. అంతా, సుశీలను నష్టజాతకురాలన్నారు. ఆ తరువాత సుశీలకు పెళ్ళిప్రస్తావనే లేదు. ఆమెకు ఆ ఆశకూడాలేదు పరువుగా బ్రతకాలని ప్రతిఅడుగూ జాగ్రత్తగానే వేసింది. చివరకు చేయని నేరానికి కులట అనే అపవాదుకుకూడా గురిఅయింది. చెల్లెలి వివాహానికి అడ్డుతొలగుటకై ఆత్మహత్యకు పూనుకుంటుంది. నరేంద్ర బాబు ఆమెను రక్షించి ఆదరిస్తాడు. ఆమె పరిచయముతో అనురాగానికి అర్ధాన్ని, మమతకు తాత్పర్యాన్ని తెలుసుకొని తిరిగి సంఘంలో ఒక మనిషిగా తిరగగలుగుతాడు. చివరకు ఆమెను అర్ధాంగిగా అంగీకరిస్తాడు. శేషగిరి భుజంగరావుని హత్యచేసి, చాలాకాలానికి చూడాలని వచ్చిన రవీంద్రబాబుమీద నేరం మోపుతాడు.

రవీంద్రబాబు తన నిర్దోషిత్వాన్ని ఎలా రుజువుపరుచుకున్నాడు?

చితికిన శివయ్యసంసారం తిరిగి ఎలా ఒకటయింది ?

స్వశక్తిపై బ్రతకాలని యిల్లువిడిచిన రవీంద్ర ఎలా గొప్పవాడయినాడు ?

నిధుల రహస్యం తెలిసిన భుజంగరావు చనిపోగా నిధులెలా బయటపడినయి ?

—o—

: పాటలు :

రచన : డా॥ సి. నారాయణరెడ్డి పాడినవారు : ఎస్. జానకి

సుశీల : సాకి : శ్రీ వేంకటాచల శిఖరాగ్రవాసా

ఆశ్రితమందార ! హే శ్రీనివాసా హే శ్రీనివాసా !

ప. శరణన్నవారిని కరుణించే
తిరుమలవాసా ! జగదీశా !
చల్లని నీచూపే చాలును స్వామీ
సురుచిర మందర దరహాసా
తిరుమలవాసా జగదీశా

చ. 1 అందరు నీ కనుపాపలేకాదా
ఈ దీనులపై నీ దయరాదా ?
ఇలవేలుపువై వెలసినదేవా
ఈ యింటి చీకటి తొలగించరావా
తిరుమలవాసా ! జగదీశా ॥తిరు॥

చ. 2 ఏ సిరులూ కోరి నిను కొలువలేదు,
ఏ వరములు మేము ఆశించలేదు
కలతలు కనరాని కన్నీరులేని
బ్రతుకుంటేచాలు అదేపదివేలు
తిరుమల వాసా ! జగదీశా ॥తిరు॥

పాట 2

రచన : డా॥ సి. నారాయణరెడ్డి పాడినవారు : శ్రీ ఘంటసాల

రవి : ప. నామది పాడిన ఈ వేళలో - నవ
జీవన వాహిని పొంగెనులే
నామది పాడిన ఈ వేళలో

చ. కోయిల గొంతున కొసరేరాగం
కొండవాగులో కులికేరాగం
వ్రేలికొసలలో నటియించగా - నా
వ్రేలి కొసలలో నటియించగా
నీలాల గగనాలు నినదించనా ॥నామది॥

చ. మీరా బ్రతుకున నిండినరాగం
రాధ మనసులో పండిన రాగం
నా రసగీతికి ప్రాణముకాగా
నాదాల వేదాలు పలికించనా ॥నామది॥

పాట 3

రచన : డా॥ సి. నారాయణరెడ్డి పాడినవారు :
ఘంటసాల, యస్. జానకి అండ్ కోరస్

విజయ : చిరునవ్వుల చినవాడే
పరువంలో ఉన్నాడే
నా మనసే దోచాడే
ఏమేమో చేశాడే

కోరస్ : ఏం చేశాడే ?

విజయ : అదే చెప్పలేనే ! అదే చెప్పలేనే
అందగాడే ! అందనివాడే !

విజయ : చ. 1 నను చూసి నవ్వేసి నా చెంతకు చేరాడే
ప్రియమైన చినదానా నీపేరేమన్నాడే !

రవి : నీలవేణివన్నాడే ! పూలబాణమన్నాడే
వెన్నముద్దవన్నాడే ! చిన్నిముద్దు ఇమ్మన్నాడే

రవి : చ. 2 ఓ బేలా సిగ్గేలా అని చెంపలు నిమిరాడే
నా గానం నా ప్రాణం నీవేనన్నాడే

విజయ : ప్రాణసఖీ అన్నాడే ! చంద్రముఖీ అన్నాడే !
నా దేవతవన్నాడే ! నన్ను అల్లుకున్నాడే !

కోరస్ : ఇంకేం చేశాడే ?

విజయ : అదే చెప్పలేనే ! అదే చెప్పలేనే
అందగాడే ! అందనివాడే ॥అం॥

పాట 4

రచిన : డా॥ సి. నారాయణరెడ్డి పాడినవారు :
వినోద్ కుమార్

నేపధ్యం – ప. మనసే మనిషికి తీయని వరమూ
మనసులేని బ్రతుకే తీరని శాపమూ .
తీరని శాపమూ

చ. నిట్టూర్పుల సుడిగాలి విసిరినా
కన్నీటి జడివాన కురిసినా
విధి నెదిరించి మనిషి నిలవాలి
అందుకే మనిషికి నిండుమనసు కావాలి
నిండు మనసు కావాలి ॥మ॥

చ. పక్షుల కుంటాయా పరీక్షలూ
రాళ్ళకు పడతాయా శిక్షలూ
మనిషి అన్నవాడికే శిక్షలూ పరీక్షలూ
అందుకే మనిషికి నిండుమనసు కావాలి
నిండుమనసు కావాలి ॥మ॥

చ. లోకులు కాకులై పొడిచినా
కాలం నిప్పులే చెరిగినా
చిరునవ్వే తోడుగా జీవించగలగాలి
అందుకే మనిషికి నిండుమనసు కావాలి
నిండుమనసు కావాలి ॥మ॥

పాట 5

రచన : డా॥ సి. నారాయణరెడ్డి పాడినవారు : ఘంటసాల

రవి : ప. హాయ్... చుక్కలచీర కట్టుకొని
మబ్బుల ముసుగు వేసుకొని
మెరుపుతీగ నడుము ఊగ
పడుచుపిల్ల ఎదురైతే
ఒక చిలిపినవ్వు చిలికిస్తే
ఏమంటారు - మీరేమంటారు ॥ఏమం॥

చ. సందెవేళ ఏటిగట్టున సరదాగా పోతుంటే
సనసన్నని గాలితెరలే చలచల్లగ వీస్తుంటే
కోయిలలే కూస్తుంటే
కోరికలే లేస్తుంటే!
అంతలో ఒక ముద్దుగుమ్మ
హంసనడకల పైడిబొమ్మ
చెంతచేరి నిలబడితే
చెంపమీటి కన్నుగొడితే
ఏమంటారు - మీరేమంటారు

చ. పండువెన్నెల పందిరిలోన వెండిపూలే పూస్తుంటే
బొండుమల్లెల ఘుమ ఘుమలే గుండెలో కమ్మేస్తుంటే
ఒంటరిగా కూచుంటే
కొంటెమనసే ఆగకుంటే
అంతలో ఒక రామచిలుక
అందమైన బంగారు కణిక
ఒళ్ళు ఝల్లుమన కనబడితే
ఉన్నపాటున పైనబడితే
ఏమంటారు - మీరేమంటారు

పాట 6

రచన : డా॥ సి. నారాయణరెడ్డి పాడినవారు :
మంగళంపల్లి బాలమురళీకృష్ణ, నూకల చినసత్యనారాయణ

1. చంద్రశేఖర ప్రసాదు
2. రవీంద్రబాబు

ప. కరుణామయీ శారదా
కమనీయ గాన వరదాయినీ
కమలలోచనీ కమలజురాణీ
విమలరూపిణీ వీణాపాణీ
నమోనమో దివ్యవాణీ ॥కరుణా॥

చ. వాల్మీకి కవితా మంజరివై
నారద గళమున నాదలహరివై
కవి గాయకులకు కల్పవల్లివై
పలుకులందు నవకళలు చిందు రస
భావరాగ తాళరంజనీ ॥కరుణా॥

పాట 7

రచన : డా॥ సి. నారాయణరెడ్డి పాడినవారు : ఘంటసాల,
జానకి

రవి : ప॥ పలికేది నేనైనా
పలికించేది నీవేలే
భావమునీవై రాగమునేనై
బ్రతుకే పులకించెలే ॥ప॥

విజయ : చ॥ చల్లగసాగే జాబిలిలోని
అల్లరి నవ్వులు నీవే

రవి : చిలిపిగ సోకిన పూలగాలిలో
చిలికిన గంధాలు నీవేలే ॥ప॥

విజయ : చ॥ వలచిన ప్రియుని కౌగిలిలోని
మధురిమ క్షణమే చాలు

రవి : రాగమయీ నీ సోగకనులలో
రవళించు రసమయ రాగాలు ॥ప॥

రవి : చ॥ బృందావనిలో యమునాతటిపై
వేచిన రాధవు నీవే

విజయ : మంజులగాన తరంగాల పొంగించు
మాధవమూర్తివి నీవేలే ॥ప॥

శుభం

-: సాంకేతిక వర్గం :-

మాటలు	శ్రీ పినిశెట్టి
పాటలు	డా॥ సి. నారాయణరెడ్డి
ఫొటోగ్రఫీ	కె. యస్. ప్రసాద్
కళ	సూరన్న
ఎడిటింగ్	కందస్వామి
మేకప్	పీతాంబరం, భద్రయ్య, చిరంజీవిరావు, కృష్ణ
దుస్తులు	వి. యస్. గాంధి (జీనార్ట్స్)
కేశాలంకరణ	తాతారావు
నృత్యం	చోప్రా
స్టంట్స్	అలంగేశ్వరస్వామి
అసోసియేట్ డైరెక్టర్	పి. వి. సత్యనారాయణ
సాంగ్స్, రీ-రికార్డింగ్	వి. శివరాం, B. Sc., (వాహిని)
ప్రాసెసింగ్	రంగనాథన్, (విజయా లేబరేటరీ)
స్టూడియో	ఏ. వి. యం.
స్టిల్సు	బౌనా
పబ్లిసిటి	కేతా
ప్రెస్ పబ్లిసిటి	జయ్యలక్ష్మి
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	గాడి సత్యం

స్క్రీన్-ప్లే, దర్శకత్వం :

శ్రీ ఎ. సి. త్రిలోక్‌చందర్, M. A.

నిర్మాత : శ్రీ సి. యస్. రాజు

సంగీతం : శ్రీ టి. చలపతిరావు

శ్రీ రామకృష్ణా ప్రింటింగ్ వర్క్సు, విజయవాడ-2.

పద్మశ్రీ - నటరత్న
యన్.టి. రామారావు
సమర్పించు



శ్రీ విజయ వేంకటేశ్వర ఫిలింస్

పవిత్ర హృదయాలు

స్క్రీన్‌ప్లే - దర్శకత్వం. A.C. త్రిలోక్‌చందర్ M.A. నిర్మాత: C.S. రాజు

సంగీతం: T. చలపతిరావు